WANTED REPORTERS
నవతరం తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ కావాలన్న కోరిక ఉందా...
ఐతే నవతరం మీ కోసం అద్భుతమైన అవకాశం కల్పిస్తుంది.
వివరాలకు : 9618907705
navataramtelugudaily@gmail.com



# నవతరం

తెలుగు దినపత్రిక

ప్రచురణ కేంద్రం: హైదరాబాద్ , రాజమండ్రి | సంపుటి : 12 | సంచిక : 343 శనివారం25 -4-2026 | పేజీలు : 4 | వెల : 5-00




## మహిళా బిల్లుపై అసెంబ్లీలో చర్చ

మిగతా 2లో

### వ్యతిరేకించిన పార్టీల తీరును ఎండగతాం- ఎన్‌డిఏ నేతలతో చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్

అమరావతి,నవతరం

చట్టసభల్లో మహిళ రిజర్వేషన్ బిల్లుపై ఇండియా కూటమి వైఖరిని ప్రజలకు ముఖ్యంగా మహిళలకు వివరించాలని ఎన్డీయే కూటమిలోని పార్టీల నేతలకు సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శుక్రవారం అమరావతిలో ఎన్డీయే నేతలు, ఆయా పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఆయన టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. అందులో ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ పాల్గొన్నారు. మహిళ రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీతోపాటు ఇతర భాగస్వామ్య పక్షాల వైఖరిని ప్రజలకు వివరించాలని సీఎం చంద్రబాబును పీవీఎన్ మాధవ్ కోరారు. అందుకు సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. రాబోయే 10 రోజుల్లో ఏపీ అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈ సమావేశాల వేదికగా 'ఈ అంశం' పై చర్చిద్దామన్నారు. మహిళ రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ మినహా అన్ని పక్షాలు సమర్థించాయని ఆయన గుర్తు చేశారు. మహిళ రిజర్వేషన్ బిల్లును మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ



## వానాకాలంలో సాగు చేసే సన్న వరిరకాలపై సమీక్ష

- అందుబాటులో డిమాండ్ ఉన్న విత్తనాలు
- ఎంఎస్‌పి భారాన్ని రాష్ట్రాలపై మోపొద్దు
- ప్రకటించిన పంటలన్నింటిని కేంద్రమే కొనాలి
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల డిమాండ్

## ఆర్టీసీ సమ్మెలపై ప్రభుత్వం సానుకూలం

### సమ్మెపై జెఏసితో మంత్రుల చర్చలు- ఆర్టీసీని బలోపేతం చేద్దామన్న భట్టి



హైదరాబాద్,నవతరం

ఆర్టీసీ సమ్మెపై చర్చలు కొలిక్కి వచ్చినట్లేనని భావిస్తున్నారు. ప్రభుత్వం కూడా కార్మికుల పట్ల సానుకూలతతో ఉన్నట్లు సమాచారం. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన సచివాలయంలో ఆర్టీసీ జేఏసీ నేతలతో మంత్రుల బృందం భేటీ కొనసాగుతోంది. ఈ సమావేశంలో మంత్రులు

మిగతా 2లో

## ఉత్తర తెలంగాణలో ఎండల తీవ్రత

4.3 డిగ్రీల సెల్సియస్ గరిష్ఠ పగటి ఉష్ణోగ్రత

రాగల అయిదు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు

గాలిలో తేమ ఉదయం 30-50 శాతం, మధ్యాహ్నం 10-15 శాతం




2లో




2లో

### పేటీఎంకు ఆర్‌బిఐ షాక్

- పేమెంట్స్ బ్యాంక్ లైసెన్స్ రద్దు
- కొత్త కస్టమర్లను చేర్చుకోవడం, డిపాజిట్లు స్వీకరరించడం వంటి కార్యకలాపాలపై నిషేధం
- డిపాజిటర్లు, ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా బ్యాంక్ మేనేజ్‌మెంట్



### హుగ్లీ నదిలో ప్రధాని విహారం

- బెంగాలీల్లో గంగానదికి ప్రత్యేకత ఉంది
- ఎక్స్ వేదికగా ఫోటోలు పంచుకున్న మోడీ

2లో



### అమరావతిపై అక్కసు వెళ్లగక్కేవారితో ఏం పని

జగన్ పార్టీని పట్టించుకోవాల్సిన పనిలేదు

మంత్రి గుమ్మడి సంధ్యారాణి విమర్శలు

## సచివాలయంలో ఆదాయ వనరుల సమీకరణపై కేబినెట్ సబ్ కమిటీ



- పారిశ్రామికవేత్తల ఆమోదంతోనే హిల్ట్ పాలసీ
- పరిశ్రమలను ఓఆర్ఆర్‌కు అవతల తరలించే ప్రతిపాదన
- నగరంలో కాలుష్యరహిత వాతావరణం కోసం కృషి
- చైనా తరహాలో ఇండస్ట్రియల్ బ్లాక్ అభివృద్ధి
- భూముల ధరలను పెంచడానికి నిర్ణయం
- కేబినేట్ సబ్‌కిటీ భేటలో డిప్యూటి సిఎం భట్టి

హైదరాబాద్,నవతరం

సచివాలయంలో ఆదాయ వనరుల సమీకరణపై కేబినెట్ సబ్ కమిటీ సమావేశం అయింది. సవరించిన మార్కెట్ విలువలను అమలు చేయాలని నిర్ణయించింది. మే మొదటి వారం నుంచి రాష్ట్రంలో భూముల రిజిస్ట్రేషన్ ధరలు పెరగనున్నాయి. పారిశ్రామికవేత్తల ఆమోదంతోనే హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ హిల్ట్ పాలసీ అమలుకానున్నట్లు కేబినెట్ సబ్ కమిటీ తెలిపింది. ఓఆర్ఆర్ బయట ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించింది. ఆదాయ సమీకరణపై అశ్రద్ధ వహిస్తే వేటు తప్పదని అధికారులను కేబినెట్ సబ్ కమిటీ హెచ్చరించింది. కొత్త ఇండస్ట్రియల్ పాలసీలో కార్మికుల వసతి కోసం డార్మెటరీలు తప్పనిసరి చేసింది. కాగా, రాష్ట్రంలో వ్యవసాయ భూముల మార్కెట్ విలువ గరిష్ఠంగా రెండు నుంచి మూడు రెట్లు పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం ఎకరాకు 6 లక్షల రూపాయలుగా ఉన్న విలువ 12 లక్షల రూపాయల నుంచి 18 లక్షల రూపాయల వరకు పెరిగే అవకాశం ఉంది. హైదరాబాదు నగరం తో పాటు, రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్ఫర్మేషన్ తీసుకువచ్చిందని, ఈ పాలసీని ప్రజాస్వామ్య పద్ధతిలో అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రెవెన్యూ రిసోర్స్ మొబ లైజేషన్ క్యాబినెట్

- మిగతా 2లో పేజిలో



## బెంగాల్‌లో జగిల్ రాజ్ ఖేల్ ఖతం

- భారీ ఓటింగ్ బిజెపి అధికారానికి సూచిక
- టిఎంసి పూర్తి మహిళా వ్యతిరేక పార్టీ
- ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు

కోల్‌కతా, నవతరం

పశ్చిమ బెంగాల్‌లో నమోదైన భారీ పోలింగ్.. రాష్ట్రంలో మమత ఆధ్వర్యంలోని టీఎంసీ జంగిల్ రాజ్ పాలనకు అంతం అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. బెంగాల్‌లోని డుమ్ డుమ్‌లో శుక్రవారం జరిగిన బీజేపీ ప్రచార సభలో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడి టీఎంసీ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమ బెంగాల్‌లో గురువారం జరిగిన తొలి దశ ఓటింగ్‌లో భారీ స్థాయిలో పోలింగ్ నమోదైన సంగతి తెలిసిందే. ఈ అంశంపై కూడా మోదీ మాట్లాడారు. తొలి దశ ఎన్నికల్లో రికార్డ్ స్థాయిలో పోలింగ్ నమోదైందంటే అది టీఎంసీ మహా జంగిల్ రాజ్ ప్రభుత్వానికి అంతం మొదలైనట్లే. రాష్ట్రంలో బీజేపీ కచ్చితంగా అధికారంలోకి వస్తుంది. బీజేపీకి అండగా నిలుస్తున్న మహిళా ఓటర్లకు ధన్యవాదాలు. గురువారం నాడు బీజేపీకి లభించిన మద్దతు పార్టీ విజయ శంఖారావం పూరించినట్లే. బెంగాల్‌లో ఎక్కడ ప్రజాస్వామ్యాన్ని తన నిరంకుశత్వంతో టీఎంసీ అంతం చేసిందో,

- మిగతా 2లో పేజిలో

# సచివాలయంలో ఆదాయ వనరుల సమీకరణపై కేబినెట్ సబ్ కమిటీ

సబ్ కమిటీ సమావేశం కమిటీ చైర్మన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో పాటు కమిటీ సభ్యులు, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావులు పాల్గొన్నారు. పాలసీపై సమీక్ష సమావేశంలో ఇండస్ట్రియల్ ఎస్టేట్స్ ప్రతినిధులు సైతం పాల్గొని వారి అభిప్రాయాలు తెలిపారు. ఎయిర్ పొల్యూషన్ ఇండెక్స్ గణనీయంగా పెరిగిపోతున్న తరుణంలో కాలుష్యకారక పరిశ్రమలు అన్నిటిని ఓఆర్ఆఆర్ అవతలికి తరలించాలని కంపల్సరీ చేస్తే అందరూ వెళ్ళిపోతారని కొందరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ల ప్రతినిధులు స్వయంగా చెప్పినప్పటికీ, మేం అందరి అభిప్రాయాలు పరిగణలోకి తీసుకొని ప్రజాస్వామ్య పద్దతిలో ముందుకు పోతున్నామని డిప్యూటీ సీఎం వివరించారు. అన్ డెవలప్డ్ ల్యాండ్ పాలసీ కింద భూములను అభివృద్ధి చేసే కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, ఇండస్ట్రియల్ పార్కుల ప్రతినిధులు కలిసి అభివృద్ధి చేసుకునే ఆలోచన చేయాలి అన్నారు.

ఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డు మధ్య ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేస్తే మంచిదని, చైనా తరహాలో ప్రత్యేకంగా పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయాలని ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్రతినిధులు సూచించారు ఈ సూచనలను స్వాగతిస్తున్నాం, పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ఎవరిని ఇబ్బంది పెట్టాలన్న ఆలోచన తమకు లేదని నగరాన్ని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవడమే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఈ క్యాబినెట్ లక్ష్యం అన్నారు. ఓ.ఆర్.ఆర్ లోపల ఉన్న అన్ని ఇండస్ట్రియల్ అసోసియేషన్ తో కూర్చొని చర్చించి పాలసీ అమలును వేగవంతం చేసుకుందాం అని డిప్యూటీ సీఎం సూచించారు. పాలసీ గై÷-లడైన్స్ రూపొందించే ముందు ఇండస్ట్రియల్ ఎస్టేట్ల ప్రతినిధుల ఆలోచనలకు చోటు కల్పించే ప్రయత్నం చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు.



రాష్ట్రంలో పరిశ్రమలు బాగా నడవాలి, కాలుష్యం ఉండకూడదని, పాలసీలో రాష్ట్ర ప్రభుత్వం చాలా ఓపెన్ గా ఉందని కమిటీ సభ్యుడు మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కొత్త ఇండస్ట్రియల్ పాలసీలో కార్మికుల కోసం డార్మెటరీలు తప్పనిసరి చేశామని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. హిల్ట్ పాలసీని స్వాగతిస్తున్నామని చర్లపల్లి ఇండస్ట్రీస్ అసోసియేషన్ అధ్యక్షుడు డి శ్రీనివాస్ రెడ్డి సమావేశంలో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుతం మేము ఉంటున్న భూములను 30 సంవత్సరాల క్రితమే ఆనాటి ప్రభుత్వం నుంచి కొనుగోలు చేశామని వివరించినట్టు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## అమరావతిపై అక్కసు వెళ్లగక్కేవారితో ఏం పని

అమరావతి,ఏప్రిల్24 అమ్మ, అమరావతి, ఆంధ్రప్రదేశ్ అంటే ఇష్టం లేని వారిని ప్రజలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. సమాధానం చెప్పాల్సిన అవసరమూ ప్రభుత్వానికి లేదని తెలిపారు. ఈ మేరకు మాజీ సీఎం జగన్ రెడ్డిపై మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ రాజకీయం చేయాలనుకుంటే.. ముందు ఇంటిని చక్కబెట్టుకోవాలని హితవుపలికారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిపై వైసీపీ నేతలకు అసూయ ఎక్కువై, కడుపుమంటతో మొసలి కన్నీరు కారుస్తున్నారంటూ వ్యాఖ్యానించారు. ఉత్తరాంధ్రను అభివృద్ధి చేసింది.. చేసేది తామే అని మంత్రి స్పష్టం చేశారు. ఒక్క అవకాశం ఇస్తే ఉత్తరాంధ్రను, విశాఖను కబ్జా చేసి, ఎవరూ బతకలేకుండా ఆస్తులు లాక్కున్నారని ఆరోపించారు. విశాఖ వాసుల మంచితనాన్ని దౌర్జన్యంగా దోచుకున్నారని అన్నారు. రుషికొండను బోడికొండను చేయటంతో పాటు స్టీల్ ఎ÷-లాంట్‌ను మూసివేయించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యాపారాలు, వ్యవహారాలను సర్వనాశనం చేసిన వారు ఇప్పుడు ఉత్తరాంధ్ర మంచి చెడుల గురించి మాట్లాడటానికి సిగ్గుపడాలన్నారు.కూటమి అధికారంలోకి వచ్చాక స్టీల్ ఎ÷-లాంట్‌ను తిరిగి ఓపెన్ చేయించామని మంత్రి సంధ్యారాణి అన్నారు. సీఎం చంద్రబాబు, లోకేశ్ కృషితో ప్రపంచ ప్రఖ్యాత గూగుల్ సంస్థ ఏపీకి వచ్చిందన్నారు. అర్సెల్లార్ మిట్టల్‌తో పాటు ఎన్నో ప్రతిష్ఠాత్మక సంస్థలు ఉత్తరాంధ్రకు క్యూ కడుతున్నాయని తెలిపారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం వందేళ్ల కూటమి ప్రభుత్వం జరుపు కుంటోందన్నారు. వైసీపీ హయాంలో పార్టీ మీటింగ్‌లు పెడతారని వీసీలు కూడా భయపడిపోయారని సంధ్యారాణి పేర్కొన్నారు.

## హుగ్లీ నదిలో ప్రధాని విహారం



కోల్‌కతా,ఏప్రిల్24(ఆర్ఎన్ఎ): ప్రధాని నరేంద్ర మోదీ పశ్చిమ బెంగాల్లో పర్యటిస్తున్నారు. శుక్రవారం కోల్‌కతాలోని హుగ్లీ నదిలో బోట్ రైడ్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా కెమెరాను చేతపట్టి నది అందాలను క్లిక్‌మనిపించారు. దీనికి సంబంధించిన ఫొటోలను ఆయన ఎక్స్‌లో పంచుకున్నారు. హుగ్లీ నది బెంగాల్ సంస్కృతితో ముడిపడి ఉందని మోదీ పేర్కొన్నారు. బెంగాలీల జీవితాల్లో గంగానదికి ఒక ప్రత్యేక స్థానం ఉందని, దాని జలాలు ఒక ప్రాచీన నాగరికత స్ఫూర్తిని మోసుకెళ్తాయన్నారు. ఈ రోజు ఉదయం హుగ్లీ నది తీరంలో కొంత సమయం గడిపినట్లు వెల్లడించారు. ఈ క్రమంలో నదిలో పడవ నడిపేవారితో పాటు, ఉదయపు నడకకు వచ్చిన వారితో కాసేపు ముచ్చటించినట్లు తెలిపారు. పడవ నడిపేవారి శ్రామిక శక్తిని ఈసందర్భంగా మోదీ కొనియాడారు. ఎన్నికల్లో గెలిపిస్తే.. పశ్చిమ బెంగాల్ అభివృద్ధికి, ప్రజల శ్రేయస్సు కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. హుగ్లీ నది ఒడ్డున తాను వెచ్చించిన సమయం చాలా ప్రత్యేకమైనదని మోదీ మరో పోస్టులో పేర్కొన్నారు. చరిత్రాత్మక విద్యాసాగర సేతు, హౌవ్‌డా వంతెనను దగ్గరగా చూడటం ఆనందంగా ఉందన్నారు.

## వానాకాలంలో సాగు చేసే సన్న వరిరకాలపై సమీక్ష



హైదరాబాద్,ఏప్రిల్24( కేంద్ర ప్రభుత్వం ఎంఎస్‌పి ప్రకటించి, పంటలను కొనే బాధ్యతను మాత్రం రాష్ట్రాలపై వేస్తుందని మంత్రి తుమ్మల అన్నారు. దీంతో రాష్ట్రంపై అధిక భారం పడుతుందని తెలిపారు. ఎంఎస్‌పి ప్రకటించిన ప్రతి పంటను కేంద్రమే కొనుగోలు చేయాలని మంత్రి డిమాండ్ చేశారు. సచివాలయంలో వ్యవసాయశాఖ కమిషన్ చైర్మన్ కొదండ రెడ్డి మరియు కమిషన్ సభ్యులతో సమావేశమైన మంత్రి తుమ్మల, వచ్చే ఖరీఫ్ సీజన్ కోసం అందుబాటులో ఉంచాల్సిన వరి రకాల ఎంపిక, విత్తన లభ్యత, సాగు ప్రణాళికలపై వ్యవసాయశాఖ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. వ్యవసాయశాఖ అధికారులు వచ్చే ఖరీఫ్ సీజన్ కోసం వివిధ రకాలను సిద్ధం చేసినట్లు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత సంవత్సరం 33 రకాల సన్న రకాలను అందుబాటులో ఉంచడం వలన రైతులు అమ్మకాల సందర్భంలో ఇబ్బందులు ఎదుర్కొన్నట్టు, కొన్నింటికి బోనస్ కూడా రాకుండా ఇబ్బందులు పడ్డారని ప్రభుత్వం దృష్టికి వచ్చిందని తెలిపారు.

## ఆర్టీసీ సమ్మెలపై ప్రభుత్వం సానుకూలం



పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, వివేక్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి చాలా బాధాకరమని పేర్కొన్నారు. ఇలాంటి విషాదకర ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు.ఆర్టీసీని మనం బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉంది. బీఆర్ఎస్ పాలనలో ఆర్టీసీ చిన్నాభిన్నమైంది. అప్పటి పాలకులు ఎంత కఠినంగా వ్యవహరించారో మీకందరికీ తెలుసు. గత పాలకుల మాదిరిగా మేము వ్యవహరించబోం. ఆర్టీసీకి సంబంధించిన పాలన, విధానపరమైన నిర్ణయాలపై చర్చిద్దాం. కార్మికుల సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించుకుందామని భట్టి అన్నారు. మొత్తం 32 డిమాండ్లను జేఏసీ నేతలు మంత్రుల ముందు ఉంచారు. ఇప్పటికే 29 డిమాండ్లపై సానుకూలంగా ఉన్నామని మంత్రి పొన్నం ప్రకటించిన నేపథ్యంలో.. మూడు కీలక డిమాండ్లపై మంత్రులు, జేఏసీ నేతలు చర్చిస్తున్నారు. ప్రభుత్వంలో విలీనం, కార్మిక సంఘాలకు గుర్తింపు, పీఆర్‌సీపై చర్చలు కొనసాగుతున్నాయి. ఆర్టీసీ బోర్డు పరిధిలోని సమస్యలను యాజమాన్యం, ఉద్యోగులు పరిష్కరించుకోవాలని.. ప్రభుత్వ పరిధిలోని అంశాలను పరిష్కరిస్తామని మంత్రులు తెలిపారు.

## బెంగాల్‌లో జగిల్ రాజ్ ఖేల్ ఖతం

అక్కడే, మొదటి దశలోనే ప్రజలు ప్రజాస్వామ్య దేవాలయాన్ని నిర్మించడం ప్రారంభించారు. బీజేపీ అధికారంలోకి రాగానే ఆయుష్మాన్ భారత్ యోజన పథకాన్ని వర్తింపజేస్తాం. అర్హులైన వారికి ఐదు లక్షల వైద్యం అందిస్తాం. ప్రభుత్వం ఏర్పడ్డ తొలి క్యాబినెట్ మీటింగ్‌లోనే దీనిపై నిర్ణయం తీసుకుంటాం. టీఎంసీ మహిళా వ్యతిరేక పార్టీ. మహిళలు అభివృద్ధి చెందాలని టీఎంసీ కోరుకోవడం లేదు. మహిళల భద్రతే బీజేపీ మొదటి ప్రాధాన్యం. బెంగాల్ ఆడబిడ్డలు అత్యాచారానికి గురై న్యాయం కావాలని కోరితే.. ఆడబిడ్డలు బయటకు రాకూడదని టీఎంసీ ప్రభుత్వం చెబుతోంది. మహిళలు కలలు కనడాన్ని టీఎంసీ అంగీకరించదని వ్యాఖ్యానించారు. ఆర్‌జీ కర్ ఆస్పత్రిలో హత్యాచారానికి గురైన బాధిత యువతి తల్లి రత్న దేవ్‌నాథ్‌ను ప్రధాని మోదీ కలిశారు. ఆమెను బీజేపీ ఈ ఎన్నికల్లో తన పార్టీ తరఫున పానిహటి నుంచి బరిలోకి దింపింది. ఈ అంశంపై మోదీ స్పందించారు. రత్న దేవ్‌నాథ్.. తన కూతురును కష్టపడి డాక్టర్ చేసింది. కానీ, టీఎంసీ ప్రభుత్వం ఆమె కూతురును తీసుకెళ్లింది. మేం ఆమె తల్లిని మా అభ్యర్థిగా నిలబెట్టాం అని మోదీ అన్నారు.

## మహిళా బిల్లుపై అసెంబ్లీలో చర్చ

వ్యతిరేకిస్తుందని వివరించారు. 2023లో మహిళా రిజర్వేషన్ బిల్లుపై మోదీ ప్రభుత్వం చట్టం చేసిందన్నారు. ÷ూష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఒక కమిటీని నియమించినట్లు సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, జనసేన పార్టీ నేత, మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ కమిటీలో ఉంటారని పేర్కొన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ.. ఇప్పటికే నిడదవోలులో నిరసన ర్యాలీ నిర్వహించిన విషయాన్ని పీవీఎన్ మాధవ్ ప్రస్తావించారు. ప్రతి ఎమ్మెల్యే.. తన అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రెస్ మీట్ పెట్టి ఈ అంశాన్ని వివరించాలని నేతలకు సూచించారు. అదే విధంగా త్వరలో ఆ అంశాన్ని ప్రజలకు వివరించేందుకు మూడు ప్రాంతాలు.. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతిలో బహిరంగ సభలు ఏర్పాటు చేయాలని ఈ టెలి కాన్ఫరెన్స్‌లో కూటమి నేతలు నిర్ణయించారు.

## ముఖీం అనుచరుల చేతిలో..

**- మోసపోయాం.. మాకు న్యాయం చేయండి**

**- హైడ్రా ప్రజావాణిలో ఐలాపూర్ పేదల వేడుకోలు**





హైదరాబాద్, నవతరం: ఒకరా ఇద్దరా.. అందరూ ముఖీం అనుచరులే.. ముఖీం పెద్ద లాయర్ మా వెంట ఉన్నారు.. మీకేం కాదు.. మేం చూసుకుంటాం.. అని నమ్మబలికి మాకు 70 గజాల చొప్పున ప్లాట్లు అమ్మేశారు. ప్రభుత్వ భూమి అని మాకు తెలియదు.. అందరూ కొనుక్కుంటున్నారు.. అలాగే మేమూ కొనుక్కున్నాం.. ఇప్పుడు వారిని అడిగితే మాకేమి తెలీదు.. ఖాళీ జాగా ఉంచొద్దు.. వెంటనే ఇల్లు కట్టుకోండి అని చెబితే మీరు వినలేదని తిరిగి మమ్మలనే దబాయిస్తున్నారు. మా డబ్బులు మాకిచ్చేయండి అంటే.. అవెప్పుడో ఎవరి వాటాలు వారికి వెళ్లిపోయాయి.. మా దగ్గర లేవని దాటేస్తున్నారు. మా నోటరీలు.. అగ్రిమెంట్లు చూసి ప్రభుత్వమే మాకు న్యాయం చేయాలి..అంటూ సంగారెడ్డి జిల్లా అమీనాపూర్ మండలం ఐలాపూర్ గ్రామం, తండా నుంచి వందలాది మంది పేదలు సోమవారం హైడ్రా ప్రజావాణికి వచ్చి ఫిర్యాదు చేశారు. కురుమ మల్లేష్, మాణిక్ యాదవ్, రవి నాయక్, రామచంద్ర నాయక్ తదితరులు ముఖీం అనుచరులుగా వేర్వేరు పేర్లతో అగ్రిమెంట్లు, నోటరీలు చేసి అమ్మారంటూ పేర్కొన్నారు. కూలీ డబ్బులు చిట్టీలు వేసుకుని.. ఊళ్లలో ఉన్న కాస్త పొలం అమ్ముకుని.. నానా అవస్థలు పడి ప్లాట్లు కొనుక్కొన్నాం. ఇప్పుడెవరూ పలకడంలేదు.. ప్రభుత్వమే న్యాయం చేయాలంటూ వేడుకున్నారు. వీటికి తోడు.. నగరంలో ప్రభుత్వ భూములు, యూఎల్‌సీ ల్యాండ్స్, అసైన్డ్ భూములు కబ్జాలకు గురౌతున్నాయని హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఔటర్ రింగురోడ్డు నిర్మాణంలో సేకరించిన అసైన్డ్ భూముల్లో మట్టిని అమ్ముకున్నవారే.. ఇప్పుడు ఆ భూములను కూడా కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్నారని దుండిగల్ గ్రామ నివాసితులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఆ భూములు అసైనీలకు దక్కాలి.. లేదంటే ప్రభుత్వానికి ఉండాలి కాని మధ్యలో కబ్జాదారుల పాలవ్వకుండా చూడాలని కోరారు.

### బ్లూసీ వెనుక ఉన్న 2 ఎకరాలను కాపాడండి

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలోని బ్లూసీ హోటల్ వెనుక ఉన్న 2 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడాలని అక్కడి నివాసితులు హైడ్రా ప్రజావాణిలో దరఖాస్తు అందజేశారు. ప్రభుత్వ భూమిని కొట్టేయాలని అక్కడివారు కేసులు ఒకరిపై ఒకరు వేసుకుని నడిపిస్తున్నారని.. ఈ విషయంలో హైడ్రా చొరవ తీసుకుని కాపాడాలన్నారు. కిక్కిరిసిన జనాభా ఉన్న ఈ ప్రాంతంలో పార్కును అభివృద్ధి చేయాలని కోరారు. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా బాచుపల్లి విలేజ్ సర్వే నంబరు 54లో 2 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడాలని.., రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం, మియాపూర్ గ్రామంలోని సర్వే నంబరు 100, 101లో ఎకరా ప్రభుత్వ భూమి ఉంటే స్థానికంగా ఉన్న వారు కబ్జా చేస్తున్నారని శ్రీ శక్తి మహిళామండలి ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. సికింద్రబాద్ బేగంపేటలోని బ్రాహ్మణవాడి సర్వే నంబరు 210లో 3 వేల గజాల స్థలం ప్రభుత్వానిది కాగా.. కబ్జాలు జరుగుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. సైదాబాద్లోని ఫిష్ మార్కట్ వద్ద ఓపెన్ ప్లేస్ 4083 గజాలుంటే.. దానిని పిల్లలకోసం పార్కును అభివృద్ధి చేయాలని మేమంతా జీహెచ్ ఎంసీని కోరుతుంటే.. మధ్యలో వేరే వ్యక్తులు వచ్చి కబ్జాలు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమదంటే తమదని ఇద్దరు వ్యక్తులుప్రభుత్వ భూమిపై కోర్టుకెక్కడం.. వాళ్లలో ఎవరో ఒకరు సొంతం చేసుకుంటున్నారని.. రెవెన్యూ, జీహెచ్ ఎంసీకి కూడా ఫిర్యాదు చేశామని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. సోమవారం హైడ్రా ప్రజావాణి కి మొత్తం 52 ఫిర్యాదులు రాగా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వాటిని పరిశీలించి.. పరిష్కార బాధ్యతలను సంబంధిత అధికారులకు అప్పగించారు. క్షేత్రస్థాయిలో పర్యటించి.. పత్రాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు.

# రైతు పోరాటం ఫలించింది

## 'వెంకమ్మ చెరువు' కాలువ పునరుద్ధరణ

- 'నవతరం' కథనానికి స్పందించిన అధికార యంత్రాంగం
- కబ్జాదారుడి అడ్డుకట్టలు బద్ధలు.. జెసిబిలతో కాలువ తవ్వకం
- అన్నదాతల హర్షాతిరేకాలు.. చేలకమ్మకు చేరిన సాగునీరు
- రంగంలోకి దిగిన అధికారులు, జెసిబిలతో కబ్జాల తొలగింపు
- అక్రమార్కుడు పూర్తి వేసిన కాలువను తిరిగి తవ్వించిన యంత్రాంగం
- ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవన్న అధికారులు
- తమ పోరాటానికి అండగా నిలిచిన నవతరం పత్రికకు

రైతుల ధన్యవాదాలు (నవతరం ప్రతినిధి): ఖమ్మం భద్రాద్రి/ కొత్తగూడెం జిల్లాఅక్రమార్కుల కబంధహస్తాల్లో చిక్కుకుని, అస్తిత్వాన్ని కోల్పోయే స్థితికి చేరిన వెంకమ్మ చెరువు సాగునీటి కాలువకు ఎట్టకేలకు విముక్తి లభించింది. "కబ్జా కోరల్లో నీటి ఆనవాళ్లు", "కాలువపై కబ్జా కత్తి" అంటూ 'నవతరం' పత్రిక వరుసగా ప్రచురించిన కథనాలు జిల్లా యంత్రాంగంలో కదలిక తెచ్చాయి. రైతుల విన్నపాలు, పత్రికా ఆధారాలతో ఉన్నతాధికారులు రంగంలోకి దిగడంతో, ఇన్నాళ్లూ కాలయాపన చేసిన కిందిస్థాయి యంత్రాంగం ఎట్టకేలకు చర్యలకు ఉపక్రమించింది.

**కబ్జా కోరల నుండి విముక్తి**

గత కొద్ది రోజులుగా అశ్వారావుపేట మండలం ఊట్లపల్లి గ్రామ సమీపంలోని వెంకమ్మ చెరువు ప్రధాన కాలువను


3 నవతరం
వెంకమ్మ చెరువు కాలువపై కబ్జా కత్తి

ఒక ధనవంతుడైన రైతు జెసిబిలతో పూడ్చివేసి, తన పొలంలో కలుపుకునే ప్రయత్నం చేసిన సంగతి తెలిసిందే. దీనివల్ల వందలాది ఎకరాల సాగునీటి సరఫరా నిలిచిపోయి, దిగువన ఉన్న సామాన్య రైతులు ఆందోళన చెందారు. ఇరిగేషన్ మరియు రెవెన్యూ శాఖల మధ్య సమన్వయ లోపం కబ్జాదారుడికి వరంగా మారిన తరుణంలో, బాధిత రైతులు సాక్ష్యాలతో సహా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.

**అధికారుల ఉక్కుపాదం**

ఈరోజు ఉదయం రెవెన్యూ మరియు ఇరిగేషన్ శాఖ అధికారులు భారీ పోలీస్ బందోబస్తు మధ్య కబ్జాకు గురైన ప్రాంతాన్ని సందర్శించారు. రికార్డుల ప్రకారం అది ప్రభుత్వ కాలువ అని నిర్ధారించుకున్న అధికారులు, కబ్జాదారుడు అక్రమంగా వేసిన మట్టి కట్టలను జెసిబిల సాయంతో తొలగించారు. పూడ్చివేసిన కాలువను తిరిగి యథావిధిగా తవ్వించి, నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా పునరుద్ధరించాలని కలెక్టర్ ఆదేశాల మేరకు






3 నవతరం
కబ్జా కోరల్లో 'నీటి' ఆనవాళ్లు

ఉత్తర్వులు జారీ చేశారు.

**రైతుల సంబరాలు**

తమ గోడును విన్నవించినా పట్టించుకోని తరుణంలో, పత్రికా కథనాలు తమకు అండగా నిలిచాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాలువ పునరుద్ధరణతో తమ







పంటలు ఎండుతాయన్న భయం పోయిందని, న్యాయం చేసిన అధికారులకు మరియు 'నవతరం' పత్రికకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడటంలో అధికారులు ఇలాగే కఠినంగా వ్యవహరించాలని వారు కోరుతున్నారు.

**నవతరం హెచ్చరిక:** ప్రభుత్వ భూములను, నీటి వనరులను కబ్జా చేయాలనుకునే వారికి ఈ ఘటన ఒక హెచ్చరిక. సామాన్య రైతు పక్షాన నిలబడి అక్రమాలను ప్రశ్నించడంలో 'నవతరం' ఎప్పుడూ ముందే ఉంటుంది.

# వెంకమ్మ చెరువుకు 'మట్టి' గండం

- అనుమతులు లేవు.. నిబంధనలు అసలే లేవు
- ప్రభుత్వ చెరువును మింగేస్తున్న రొయ్యల చెరువుల మాఫియా
- వెంకమ్మ చెరువులో నుండి భారీ మోటార్ల సహాయంతో ఈ రొయ్యల చెరువులకు నీటిని అక్రమంగా తరలిస్తున్నారు
- విలేకరులపై బెదిరింపులు.. పట్టించుకోని అధికార యంత్రాంగం?

నవతరం ప్రతినిధి: ఖమ్మం/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

అశ్వరావుపేట గ్రామ రెవెన్యూ లో భూమాఫియా ఆగడాలకు అడ్డూఅదుపూ లేకుండా పోతోంది. సాక్షాత్తూ ప్రభుత్వ ఆస్తులను ఆక్రమిస్తూ, నిబంధనలను తుంగలో తొక్కి సాగిస్తున్న మట్టి దందా అశ్వారావుపేట శివారులోని 'వెంకమ్మ చెరువు' అస్తిత్వాన్ని ప్రశ్నార్థకం చేస్తోంది. రొయ్యల చెరువుల సాగు ముసుగులో జరుగుతున్న ఈ భారీ తవ్వకాలు పర్యావరణానికి ముప్పుగా పరిణమిస్తున్నాయి.

**నిబంధనలు గాలికి.. లోతు వందల అడుగులు.**

వెంకమ్మ చెరువును ఆనుకొని ఉన్న ప్రైవేట్ పట్టా భూముల్లో రొయ్యల చెరువుల నిర్మాణం పేరుతో భారీ పొక్లెయిన్లు గర్జిస్తున్నాయి. మైనింగ్ శాఖ నుండి ఎటువంటి అనుమతులు పొందకుండా, ప్రభుత్వానికి చెల్లించాల్సిన సీనరేజ్ ఫీజును ఎగ్గొట్టి అక్రమార్కులు యథేచ్ఛగా తవ్వకాలు జరుపుతున్నారు. నిబంధనల ప్రకారం నిర్ణీత లోతు వరకే మట్టిని తీయాల్సి ఉండగా, ఇక్కడ మాత్రం సుమారు 10 నుండి 15 అడుగుల లోతుకు మట్టిని తవ్వేస్తూ భూగర్భ జల మట్టానికి గండి కొడుతున్నారు.


ప్రభుత్వ చెరువు ఆక్రమణ అక్రమార్కుల కన్ను పక్కనే ఉన్న ప్రభుత్వ వెంకమ్మ చెరువుపై పడింది. తవ్విన మట్టిని తరలించే ఖర్చు తగ్గించుకోవడానికి, ఆ మట్టిని నేరుగా చెరువు లోపలికి మరియు కట్టపైకి చేరుస్తున్నారు. దీనివల్ల ప్రభుత్వ చెరువు సుమారు ఒక మీటర్ మేర ఆక్రమణకు గురవుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో ఈ మట్టి వల్ల చెరువు పూడికకు గురై, నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోయే ప్రమాదం ఉంది. అంతేకాకుండా ఈ చేపల చెరువులోని వ్యర్థాలను కూడా వెంకమ్మచెరువులోకి వదులుతున్నారు. దీనివల్ల చెరువు నీరంతా కలుషితమయ్యే అవకాశం కనిపిస్తోంది.

**ప్రశ్నిస్తే బెదిరింపులు**

ఈ అక్రమాలను వెలుగులోకి తెచ్చేందుకు క్షేత్రస్థాయికి వెళ్లిన విలేకరులపై సదరు భూ యజమానులు, అనుచరులు దౌర్జన్యానికి దిగుతున్నారు. ఫోటోలు, వీడియోలు తీస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని బెదిరింపులకు పాల్పడటం ఇక్కడి పరిస్థితులకు అద్దం పడుతోంది. అధికారుల అండదండలు ఉన్నాయనే ధీమాతోనే వారు ఇంతగా రెచ్చిపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

భారీ మోటార్ల సహాయంతో వెంకమ్మ చెరువులో నుండి పైపులైన్ల ద్వారా ఈ చెరువులకు నీటిని తరలిస్తున్నారు.










**రంగంలోకి మైనింగ్ అధికారులు..**

ఈ వ్యవహారంపై జిల్లా గనుల మరియు భూగర్భ జలాల శాఖ అధికారి స్పందించారు. చరవాణి ద్వారా విలేకరుల ఫిర్యాదు మేరకు ప్రాథమిక విచారణ చేపట్టిన ఆయన, అక్కడ ఎటువంటి మైనింగ్ అనుమతులు లేవని ధృవీకరించినట్లు సమాచారం. తక్షణమే క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, యంత్రాలను సీజ్ చేయాలని మరియు ప్రభుత్వ ఆస్తులను నష్టపరిచినందుకు భారీ జరిమానా విధించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే స్థానిక ఎమ్మార్వో, నీటిపారుదల శాఖ ఏఈ కి వెంటనే ఫిర్యాదు చేయనైనది. చర్యలు తీసుకుంటామని వారు తెలియజేశారు.

**నవతరం హెచ్చరిక:**

ప్రభుత్వ వనరులను దోచుకుంటూ, పర్యావరణాన్ని విచ్ఛిన్నం చేసే శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత యంత్రాంగంపై ఉంది. ఈ అక్రమ తవ్వకాలపై ఉన్నతాధికారులు స్పందించి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తారో లేదో వేచి చూడాలి.

# పెను ప్రమాదాన్ని తప్పించిన హైడ్రా

**- ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంకర్ కూల్చివేత**
**- ఊపిరి పీల్చుకున్న సంజీవరెడ్డి నగర్ నివాసితులు**




హైదరాబాద్, నవతరం: చుట్టూ ఇళ్లు.. కార్యాలయాలు.. గట్టిగా వర్షం పడితే భయం.. ఈదురు గాలులు వేస్తే మరింత ఆందోళన.. నిరుపయోగంగా ఉన్నట్యాంకర్ ఎప్పుడు పడిపోతుందో.. ఎవరి ప్రాణాలను హరిస్తుందో అనే భయాలన్నిటినీ హైడ్రా దూరం చేసింది. దీనిని ఎలా తొలగించాలో.. ఆ సమయంలో ఏమైనా ప్రమాదం ఉంటుందా.. అనే భయాలను హైడ్రా పటాపంచలు చేస్తూ.. సురక్షితంగా ఆ ట్యాంకర్ను బుధవారం నేలకు దించింది. అందరి ఆందోళనలకు ఫుల్‌స్టాప్ పెట్టింది. సంజీవరెడ్డి నగర్లో హైడ్రా ఈ ఆపరేషన్ను నిర్వహించింది. సురక్షితంగా నిరుపయోగ ట్యాంకర్ను కూల్చింది. ఇక వివరాల్లోకి వెళ్తే.. అమీర్పేట సెంటర్ దాటి ఎర్రగడ్డ, కూకట్పల్లికి వెళ్లే మార్గంలో.. ఎడమ వైపు వెంగళరావు నగర్, కుడివైపు సంజీవరెడ్డి నగర్ ఉంటాయనేది అందరికీ తెలిసిందే. హౌసింగ్ బోర్డు వేసిన లే ఔట్లు ఇవి. ఈ రెండు కాలనీల్లో చాలా మంది ఇళ్లు కొనుక్కున్నారు. నివాసాలు పెరగడంతో విద్యా సంస్థలు వచ్చాయి. దీంతో సరస్వతీ నిలయంగా సంజీవరెడ్డి నగర్ మారింది.

**65 ఏళ్ల నాటి ఓవర్హెడ్ వాటర్ ట్యాంక్..**

సంజీవరెడ్డి నగర్లో నివాసం ఉంటున్న వేలాది కుటుంబాలకు నీరందించడానికి 10 లక్షల లీటర్ల సామర్థ్యం ఉన్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకర్ను 65 ఎళ్ల క్రితం నిర్మించారు. అందరికీ ఒత్తిడితో నీరు సరఫరా చేయాలనే ఉద్దేశంతో 80 మీటర్ల ఎత్తులో దీనిని కట్టారు. నాటి నుంచి తాగునీటి అవసరాలను తీర్చుతూ వస్తున్న ఈ ఓవర్హెడ్ ట్యాంక్ బలహీనంగా మారింది. జేఎన్టీయూ ఇంజినీరింగ్ నిపుణులు పరిశీలించి దీనిని వినియోగించరాదని.. నిర్మాణం బలహీనమైందని నివేదిక సమర్పించింది. దీంతో దాదాపు 15 ఏళ్లుగా నిరుపయోగంగా ఉంది. దీనిని తొలగించాలని జలమండలి నిర్ణయించింది. 100 గజాల పరిధిలో నిర్మాణం ఉన్నా.. చుట్టూ నివాసాలున్నాయి. 20 మీటర్ల దూరంలోనే జలమండలి, జీహెచ్ ఎంసీ, హౌసింగ్ బోర్డు కార్యాలయాలున్నాయి. అలాగే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కూడా ఉంది. ఒక వైపు రహదారి ఉన్నా.. మూడు వైపులా నివాసాలు, కార్యాలయాలున్నాయి. వీటిమీద పడకుండా దీనిని కూల్చడం కష్టంగా మారింది. ఈ క్రమంలోనే హైడ్రాను జలమండలి అధికారులు ఆశ్రయించారు. సురక్షితంగా కూల్చాలని కోరారు.

**4 గంటల్లో ఆపరేషన్ పూర్తి..**

జలమండలి లేఖ అందుకున్న వెంటనే హైడ్రా క్షేత్రా స్థాయిలో పరిశీలించింది. 6 పిల్లర్లతో.. 80 మీటర్ల ఎత్తులో 10 లక్షల లీటర్ల సామర్థ్యం ఉన్న ట్యాంకర్ను ప్రమాదానికి ఆస్కారం లేకుండా కూల్చడం ఎలా అనేది నిపుణులతో అంచనా వేసింది. బుధవారం ఉదయం 6 గంటలకు రంగంలోకి దిగింది. ఐరన్ రోప్లు బిగించింది. ఎత్తైన హిటాచీలను రెండింటిని వినియోగించింది. ప్రమాదకరంగా ఉండడంతో జాగ్రత్తగా కూల్చివేత పనులు చేపట్టి 4 గంటలు అంటే ఉదయం 10 గంటల సమయంలో మొత్తం ఆపరేషన్ను హైడ్రా పూర్తి చేసింది. నిర్దేశించిన మేరకే.. ఎంత విస్తీర్ణంలో నిర్మించారో అంతే పరిధిలో ఓవర్హెడ్ వాటర్ ట్యాంకర్ పడేట్టు చేసింది. దీంతో చుట్టుపక్కల నివాసితులు ఊపిరి పీల్చుకున్నారు. ఓవర్హెడ్ వాటర్ ట్యాంకుకు 20 మీటర్ల దూరంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయ సిబ్బంది కూడా గండం తప్పిందని ప్రశాంతంగా కార్యాలయాల్లోకి అడుగు పెట్టారు. ఎలాంటి ప్రమాదానికి ఆస్కారం లేకుండా ట్యాంకర్ను తొలగించిన హైడ్రాకు ధన్యవాదాలు తెలిపారు.

# చెరువులతో పాటు ఎస్టీపీలు సిద్ధం కావాలి

## - అప్పుడే చెరువుల పునరుద్ధరణ ప్రయోజనం
## - ఇబ్రహీం బాగ్ చెరువును సందర్శించిన హైడ్రా కమిషనర్






హైదరాబాద్, నవతరం: చెరువులను ఎంతో వ్యయప్రయాశలతో పునరుద్ధరిస్తున్నాం. చెరువులు పూర్తయ్యే సరికి ఎస్టీపీ (సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్)లు కూడా సిద్ధమవ్వాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అధికారులను ఆదేశించారు. అప్పుడే చెరువుల పునరుద్ధరణ ప్రయోజనం ఉంటుందని అన్నారు. రెండోవిడత చేపట్టిన 14 చెరువుల పునరుద్ధరణలో భాగంగా.. రాజేంద్రనగర్ మండలం, ఇబ్రహీంబాగ్‌లోని ఇబ్రహీంబాగ్ చెరువును గురువారం హైడ్రా కమిషనర్ సందర్శించారు. పనులు జరుగుతున్న తీరును పరిశీలించారు. పూడిక ఏమాత్రం లేకుండా తొలగించాలని సూచించారు. అప్పుడే చెరువుల దుర్గంధం వదులుతుందని.. అలాగే.. చెరువు పరిసరాల్లో భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. చెరువుల పునరుద్ధరణ జరిగిన సమయానికి ఎస్టీపీలు సిద్ధం కాకపోతే మళ్లీ మురుగు నీరు చేరి జలాలు కలుషితమయ్యే ప్రమాదముందని హెచ్చరించారు. ఎస్టీపీల పనులను పర్యవేక్షిస్తున్న జలమండలి అధికారులతో మాట్లాడారు. చెరువు పై భాగంలో ఎస్టీపీల నిర్మాణంలో ఎలాంటి ఆటంకం లేకుండా చూస్తామని.. పనులు వేగవంతం చేయాలని సూచించారు. 56 ఎంఎల్‌డీ సామర్థ్యంతో ఎస్టీపీలను నిర్మిస్తున్నట్టు జలమండలి అధికారులు కమిషనర్‌కు తెలిపారు. ఎస్టీపీల నుంచి వచ్చిన నీటిని కూడా ముందుగా సెడిమెంటేషన్ పాండ్‌లోకి తరలించి.. అక్కడినుంచి ప్రధాన చెరువులోకి చేరేలా చూడాలన్నారు.


చెరువుల పునరుద్ధరణలో రాజీపడొద్దు

ఇబ్రహీం చెరువు దాదాపు వంద ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ఈ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వచ్చిన ఆక్రమణలను ఇప్పటికే హైడ్రా తొలగించింది. ఆయా ప్రాంతాలను చెరువు అభివృద్ధి పరిధిలోకి తీసుకు రావాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు. ఇన్‌లెట్లు, ఔట్‌లెట్ల నిర్మాణంలో శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలని సూచించారు. వరద పెద్దమొత్తంలో వచ్చినప్పుడే చెరువులోకి నీరు చేరేలా.. మిగతా సమయంలో మురుగు నీరు కిందకు పోయేలా ఏర్పాట్లు



చూడాలని సూచించారు. ఇప్పటికే అభివృద్ధి చేసిన చెరువుల మాదిరే చుట్టూ పాత్‌వే ఉండాలని, అన్ని వయసుల వారు సేదదీరేలా అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. 29.53 చదరపు కిలోమీటర్ల నుంచి వరద నీరు చెరువుకు వచ్చి చేరుతుందని.. ఈ చెరువు నిండిన తర్వాత ఆ నీరు నేరుగా మూసీలో కలుస్తుదని కమిషనర్ చెప్పారు. అంతకు ముందు జలసంరక్షణకు పాటు పడుతున్న సాహే (సొసైటీ ఫర్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ హ్యూమన్ ఎండీవర్), ది రైన్ వాటర్ ప్రాజెక్టు సంస్థలు కొండాపూర్‌లో అభివృద్ధి చేసిన కుడికుంట చెరువును కూడా హైడ్రా కమిషనర్ సందర్శించారు. చెరువు పరిధిలోకి వచ్చే 275 గజాల స్థలాన్ని పరిరక్షించాలని ది రైన్ వాటర్ ప్రాజెక్ట్ వ్యవస్థాపకురాలు కల్పనా రమేష్ కోరారు. చెరువు పరిధిలోకి వచ్చే స్థలాలను కూడా కాపాడితే.. పార్కుల అభివృద్ధితో పాటు.. అన్ని వయసులవారు సేద దీరేలా అభివృద్ధి చేయవచ్చునని కోరారు. త్వరలోనే విచారించి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ తెలిపారు. ఆదాయ వనరుగా చెరువును మార్చడంలో కల్పనారమేష్ చూపిన చొరవను హైడ్రా కమిషనర్ అభినందించారు.

# పింకేష్ కు ఫిర్యాదు చేసిన మైసమ్మనగర్ బి బ్లాక్ కమిటీ సభ్యులు



జగద్గిరిగుట్ట, నవతరం: ప్రభుత్వ పార్క్ ప్రహారీ గోడను కూల్చివేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకుకోవాలని మైసమ్మనగర్ బి బ్లాక్ కమిటీ సభ్యులు కోరారు. ఈ మేరకు శుక్రవారం కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి మైసమ్మనగర్ బి బ్లాక్‌లో ఉన్న బుద్ద విహార్ పార్క్‌లో జీహెచ్‌ఎంసి ఆధ్వర్యంలో చదును పనులు జరుగుతున్నాయని, పక్కనే ఉన్న షిర్డీ హిల్స్ బస్తీకి చెందికి ఓ వ్యక్తి అకారణంగా ప్రభుత్వ పార్క్ స్థలానికి చెందిన ప్రహారీ గోడ కూల్చివేశారని తెలిపారు. ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేసిన సదరు వ్యక్తిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, అదే విధంగా మైసమ్మనగర్ బి బ్లాక్‌లో ఉన్న బుద్ద విహార్ పార్క్‌ను అభివృద్ధి చేయాలని కమిటీ సభ్యులు జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన జోనల్ కమిషనర్ ప్రభుత్వ ప్రహారీ గోడ కూల్చిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని, పార్క్‌ను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని చింతల్ సర్కిల్ ఉప కమిషనర్ లావణ్యను ఆదేశించారు. కార్యక్రమంలో మైసమ్మనగర్ బి బ్లాక్ అధ్యక్షుడు బసవప్ప, జనరల్ సెక్రటరీ బండారి రవిందర్‌రెడ్డి, బస్తీ పెద్దలు ఎల్‌ఎసి వెంకటేశ్, హనుమంతు, పాపిరెడ్డి, జమెదార్ సంతోష్, శ్రీశైలంచారి, రమేశ్ చారి, కుర్మారెడ్డి, రాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో 1600ల గజాల పార్కును కాపాడిన హైడ్రా

**- దుండిగల్‌లో 4.20 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం**







హైదరాబాద్, నవతరం: అత్యంత ఖరీదైన ప్రాంతంగా భావించే జూబ్లీహిల్స్‌లోని టీవీ5 కార్యాలయం వెనుక 1600 ల గజాల పార్కు స్థలాన్ని హైడ్రా గురువారం కాపాడింది. అలాగే దుండిగల్, గండిమైసమ్మ మండలం దొమ్మరపోచంపల్లి విలేజ్‌లో 4.20 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా పరిరక్షించింది. జూబ్లీహిల్స్‌లో ప్రదీప్ కుమార్ లాహోటి, సుభాష్ కుమార్ లాహోటిలు 11,700ల గజాల మేర రెండు లే ఔట్‌లు వేశారు. మధ్యలో 1600ల గజాల స్థలాన్ని పార్కు కోసం కేటాయించారు. ఈ పార్కు స్థలం తమదంటూ అక్కడి స్థానికులు తప్పుడు పత్రాలతో ఆక్రమణకు పాల్పడ్డారు. వారి మీద కేసులు కూడా పెట్టారు. ఇలా కాపాడిన పార్కు మళ్లీ ఆక్రమణలకు గురయ్యే ప్రమాదముందని ఫిర్యాదుల నేపథ్యంలో హైడ్రా గురువారం ఫెన్సింగ్ వేసింది. పార్కు స్థలంగా పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేసింది.

**దుండిగల్ – గండిమైసమ్మ మండలంలో..**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్ – గండిమైసమ్మ మండలం దొమ్మర పోచంపల్లిలోని 120/1, 120/28 సర్వే నంబర్లలో 4.15 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. పలుమార్లు ఆక్రమణలు జరిగితే.. ఎప్పటికప్పుడు వాటిని తొలగిస్తూ వచ్చింది ప్రభుత్వం. మళ్లీ ఆక్రమణలకు గురౌతుందని భావించిన మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ హైడ్రాకు లేఖ రాశారు. ఆ భూమిని కాపాడుతూ హైడ్రా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. కలెక్టర్ వినతి మేరకు గురువారం ప్రభుత్వ స్థలాన్ని కాపాడుతూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది. ప్రభుత్వ స్థలంగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది.

Owned and Published by Sirigiri Varadaraju, RNI No: APTEL/2018/76747, Dr. Narsimlu Yellampally - Bureau Chief, Telangana, 9618907705, email: navataramtelugudaily@gmail.com, Telangana State Corporate Office: Plot No. A/9, Phase -1, Alwyn Colony, Kukatpally, Hyderabad - 72, Telangana, India. website: https://navatharam.com